

వీఎంసీ కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## టి.పి.వో. వసీం బేగ్, సి.సి.పి. వరప్రసాద్

2

సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 3 జనవరి 2025
పేజీలు 8

# ప్రత్యేక దృష్టి పెట్టండి

**రైల్వేతో ముడిపడిన అంశాల్లో పురోగతిపై నిరంతర సమీక్ష**

**ఉమ్మడి తనిఖీల ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయండి**

**డీపీఆర్‌లు, ప్రతిపాదనల రూపకల్పన ప్రక్రియ కీలకం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన ప్రాజెక్టులపై ప్రత్యేక చొరవ చూపాలని, ఇందుకు సమన్వయ శాఖల అధికారులు దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న పనులు, భవిష్యత్తు ప్రాజెక్టులు, వాటిని చేపట్టే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తీసుకోవాల్సిన చర్యలపై మిగతా 2లో



కోడి పందేలు నిర్వహిస్తే

## కఠిన చర్యలు

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, పశుసంవర్ధక, మిగతా 2లో...

## రజకుల అభివృద్ధికి

అన్ని విధాలా కృషి చేస్తా

**ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సి. సావిత్రి**



**విజయవాడ, జనవరి 2, మేజర్ న్యూస్ :** రజకులను అభివృద్ధి బాటలో పయనించేలా వారికి అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సి.సావిత్రి తెలిపారు. గొల్లపూడి బీసీ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన ఆంధ్ర ప్రదేశ్ రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఛైర్ పర్సన్ సి. సావిత్రి మాట్లాడుతూ రజకులకు ఈ రోజు సుధినమని దానికి కారణం ఎంపికైన 15 మంది డైరెక్టర్ల చేత ఛైర్ పర్సన్‌గా నేను ప్రమాణ స్వీకారం చేయించడమేనన్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్క కార్పొరేషన్ చైర్మన్ కూడా ఇలా ఎంపికైనంంంంజ డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించలేదన్నారు. మా అందిరిపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉందన్నారు. మిగతా 7లో



3, 4, తేదీల్లో యువ కెరటాలు

## సన్నాహాలు పూర్తి

**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కొల్లు పునీత్, మెప్మా పిడి సాయిబాబా**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిష్టాత్మకంగా జనవరి మూడు, నాలుగు తేదీల్లో నిర్వహించే యువ కెరటాలు కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తవుతున్నాయని, స్థానిక హిందూ కళాశాల ప్రాంగణంలో యువ కెరటాల కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నామని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీ చంద్, సాయిబాబా, కొల్లు పునీత్,కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆశయం నుండి ఉద్భవించిన యువ కెరటాలు గత పది సంవత్సరాలుగా నిర్వహించడం 2



## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

**ఎంపీ బాలశౌరి**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం మచిలీపట్నంలోని కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాలులో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ, త్వరలో బందరు పోర్ట్ పనులు పూర్తి అవుతాయని, తద్వారా పోర్ట్ ఆధారిత పరిశ్రమలు వస్తాయని, రవాణా, స్టోరేజి తదితర రంగాలలో పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంచడానికి శిక్షణా కార్యక్రమాలు చేపడతామని కలెక్టర్ ఈ విషయమై చొరవ తీసుకోవాలని సూచించారు. బ్యాంకర్లు రైతులకు, కౌలు రైతులకు 2లో..

(మొదటిపేజీ తరువాయి)



## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు



ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని కోరారు. చదువుకున్న యువతకు పీఎం ఎంప్లాయిమెంట్ గ్యారంటీ పథకం కింద చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించడానికి రుణాలు ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలోని వారికి గొర్రెలు, కోళ్లు పెంచుకోవడానికి రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు. వివిధ పథకాల కింద ఋణం కోరుకునే వారి జాబితాను తయారుచేసి వారికి అనుకూలమైన రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించారు ప్రభుత్వం నిర్దేశించిన స్థాయిలో రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలని కోరారు.

## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు



రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖాధికారులతో కోడి పందేల నిర్వహణ నిషేధంపై తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కూడా కోడి పందేలు నిర్వహించకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.ఇందుకోసం అధికారులతో కూడిన డివిజన్, మండల, గ్రామ స్థాయి టీములను ఏర్పాటు చేసి కోడి పందేలు నిర్వహించకుండా నిలువరించేందుకు పకడ్బందీ ప్రణాళికను రూపొందించాలని అన్నారు.కోడి పందేలు జరుగుతున్నాయన్న సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగు చర్యలు తీసుకోవాలన్నారు.గతంలో కోడి పందేలు నిర్వహించినట్లు తెలిసిన ప్రాంతాలలో 144 సెక్షన్ విధించాలని చెబుతూ ఆదేశాలు అతిక్రమించిన వారిపై సెక్షన్ 10 ఏపి గేమింగ్ యాక్ట్ 1974, అదేవిధంగా సెక్షన్ 34 జంతుహింస నివారణ చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని,బెట్టింగులు, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలని చెప్పారు.గత సంవత్సరంలో కోడి పందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కోడి పందేల నిర్వహణ నిషేధంపై గ్రామాలలో టాం టాం వేయించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, పశు సంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మార్కెటింగ్ ఎడి నిత్యానంద, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 3,4 తేదీల్లో జరిగే యువకెరటాలకు పూర్తి కావచ్చిన ఏర్పాట్లు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జనవరి 3, 4 తేదీల్లో హిందూ కళాశాల గ్రౌండ్స్‌లో జరగనున్న యువ కెరటాలు కార్యక్రమంలో పనులు శరవేగంగా: సాగుతుండగా చేస్తున్నటువంటి ఏర్పాట్లను, ఇటువంటి అంతరాయం కలగకుండా జరగబోయే యువ కెరటాలు విజయవంతం కావాలని ఏర్పాట్లను పరిశీలించి పర్యవేక్షకులకు పలు సూచనలు అందించిన కొల్లు ఫౌండేషన్ చైర్మన్ కొల్లు నీలిమ.

## వీఎంసీ కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టి.పి.వో. వసీం బేగ్, సి.సి.పి. వరప్రసాద్





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమిషనర్ ధ్యానచంద్రను టి.పి.వో. వసీం బేగ్, సి.సి.పి. వరప్రసాద్ గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో నూతన వెలుగులను తీసుకురావాలని కోరారు. అధికారులను, సిబ్బందిని ఎప్పటికప్పుడు తమ బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించేలా వారిని ప్రోత్స హిస్తూ విజయవాడ నగర పాలక సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్న కమిషనర్ ధ్యానచంద్రకు అధికారులకు, సిబ్బందికి మార్గదర్శిగా నిలిచారన్నారు. నగర పారిశుద్ధ్య నిర్వహణలో ఎప్పటికప్పుడు సిబ్బందికి ఆదేశాలిస్తూ.. నేరుగా నగరంలోని పలు ప్రాంతాలను ఎప్పటి కప్పుడూ పర్యవేక్షిస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించి నగర పాలక సంస్థకు అవార్డులను తెచ్చేందుకు కృషి చేస్తున్న కమిషనర్‌కు, నగర పాలక సంస్థ అధికారులకు, సిబ్బందికి, నగర ప్రజలకు ఈ సందర్భంగా టి.పి.వో.వసీంబేగ్, సి.సి.పి.వరప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రత్యేక దృష్టి పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)



విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, దక్షిణ మధ్య రైల్వే, ఎన్‌హెచ్‌ఏఐ, జల వనరుల అభివృద్ధి, డ్రెయిన్లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా మంజూరైన పనులు, వాటిలో పురోగతి, భవిష్యత్తులో చేపట్టే పనులు తదితరాలపై సమీక్షించారు. వివిధ పనులకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) త్వరితగతిన రూపొందించాలని, ఇందుకు అవసరమైన ఉమ్మడి తనిఖీల ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. రైల్వేతో సంబంధమున్న పనుల పూర్తికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అమృత్ భారత్ పథకం కింద నిధులు మంజూరు తదితరాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుణదల రైల్వే ఓవర్ బ్రిడ్జ్, సింగ్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్, వాంబే కాలనీ వద్ద డబుల్ లైన్ రైల్వే అండర్ బ్రిడ్జ, మధురానగర్ పప్పుల మిల్లు వద్ద డబుల్ లైన్ రైల్వే ఓవర్ బ్రిడ్జ తదితరాలపై సమావేశంలో చర్చించారు. తిరువూరు పట్టణంలోని అంతర్గత రహదారుల మరమ్మతుల పనులపైనా చర్చించి, సాంకేతిక అంశాల పరిష్కారానికి తగిన చొరవ చూపాలన్నారు. జగ్గయ్యపేట, నందిగామ పట్టణాలకు తాగునీటి సరఫరాతో వివిధ తాగునీటి పథకాలకు సంబంధించిన మరమ్మతులపైనా దృష్టిపెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రతిపాదనలు, డీపీఆర్‌లు రూపొందించాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులకు సూచించారు. అదేవిధంగా వెలగలేరు వద్ద హెడ్ రెగ్యులేటరీ గేట్స్ రీప్లేస్‌మెంట్, జి.కొండూరు తారకరామ ఎత్తిపోతల పథకానికి మోటార్లు సమకూర్చే అంశంపైనా ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు.

సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, సీపీవో వై.శ్రీలత, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్‌తో పాటు రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, గ్రామీణ నీటిసరఫరా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 3, 4, తేదీల్లో యువ కెరటాలు సన్నాహాలు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)



జరుగుతోందన్నారు. గురువారం హిందూ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో 2014 నుండి మంత్రి కొల్లు రవీంద్ర ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. యువతలో నిద్రాణమై ఉన్న కళలను వెలికి తీసే ఉద్దేశంతో, వారిలోని ప్రతిభాపాట వారిని వెలుగులోకి తెచ్చే ఉద్దేశంతో ఈ యువ కెరటాలు కార్యక్రమం కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. సచ్చీలత, సత్ప్రవర్తన, క్రమశిక్షణ, కార్య దక్షత, యువతలో దాగివున్న ప్రతిభ, వారిలో స్ఫూర్తిని నింపే ఉద్దేశంతో నిర్వహిస్తున్న యువ కెరటాలు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. యువత చెడు మార్గాన్ని విస్మరించి, సక్రమమార్గంలో పయనించే లాగా మేధావులతో ఉపన్యాసాలు ఇప్పించడం, ఎలక్యూషన్, డ్రాయింగ్, పెయింటింగ్,పాటలు,, వ్యాసరచన, తదితర పోటీలు, నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో గెలుపొందిన యువతకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదిగిన పదిమంది మేధావుల ఉపన్యాసాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారి ఉపన్యాసాల ద్వారా విద్యార్థులలో ఉత్తేజాన్ని స్ఫూర్తిని నింపాలని మంత్రి ఉద్దేశ్యమని అన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కారాదని, సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులకు పేరు తేవాలని తెలిపారు. సెల్ఫోన్ సంస్కృతికి దూరంగా ఉండాలని అన్నారు. నిరంతర పుస్తక పఠనం విద్యార్థుల్లో విజ్ఞానాన్ని అందిస్తుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ఈ యువ కెరటాలు కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. యువ కెరటాలు కార్యక్రమానికి విచ్చేసిన వారికి షడ్రసోపేతమైన విందుని అందించడం జరుగుతుందన్నారు.రవాణా శాఖ పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, నగరపాలక సంస్థ సిబ్బంది, విద్యాశాఖ వారి సంయుక్త సహకారంతో యువ కెరటాలు కార్యక్రమానికి విచ్చేసేవారికి, పాల్గొనే వారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.గజల్ శ్రీనివాస్ కార్యక్రమం యువతను విశేషంగా ఆకర్షిస్తుందని భరోసా ఇచ్చారు. నాల్గవ తేదీ రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, లంకే శేషగిరిరావు,లంకి శెట్టి నీరజ, కరెడ్ల సుశీల, ఇలియాస్ పాషా, దింటకుర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో కొత్త ఆలోచనలు

### జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పుస్తక పఠనం ప్రతి ఒక్కరినీ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందని, ఆ అనుభూతిని ఆస్వాదించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. గురువారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి రెండు బీరువాలతో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పండుగలు, ముఖ్యమైన సందర్భాల్లో తనను కలవడానికి వచ్చినప్పుడు పుష్పగుచ్ఛాలు, మొక్కలు, స్వీట్స్, శాలువలకు బదులుగా ఉపయోగపడే మంచి పుస్తకాలను కానుకగా అందించాలని, తద్వారా వాటిని అవసరమైన వారు చదువుకునేందుకు వీలుగా భద్రపరచడం జరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఉపయోగపడే రాత పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు, ప్లేట్లు, స్కేళ్ళు తదితర విద్య సంబంధ ఉపకరణాలను అందించాలని వాటిని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు అందించటం జరుగుతుందన్నారు. తాను ఇప్పటికీ సమయం దొరికినప్పుడల్లా పుస్తకాలను ఎంతో ఆసక్తిగా చదువుతానని, చదువుకునే రోజుల్లో సైతం పుస్తక పఠనానికి ఎక్కువ సమయం కేటాయించేవాడినని నాటి సంగతులను కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులతో పంచుకున్నారు. ఇప్పటివరకు వివిధ రకాలైన 286 పుస్తకాలు అధికారుల నుంచి రాగ, వాటన్నిటిని ప్రత్యేకమైన బీరువాల్లో భద్రపరిచారు. అందుబాటులో ఉన్న పుస్తకాలను చదువుకోదలిచినవారు అక్కడే చదువుకుని మరల అక్కడ ఉన్న సిబ్బందికి అందించాల్సి ఉంటుందని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ చేసిన ఈ ప్రయత్నాన్ని పలువురు అధికారులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఉద్యాన శాఖ అధికారిణి జె జ్యోతి, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పిడి విజయలక్ష్మి, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మారెడ్డి స్కూల్లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు






**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా కొమ్మారెడ్డి పాఠశాలలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. 8 నుండి 5వ తరగతి విద్యార్థుల వరకు 69 మంది విద్యార్థులు చక్కని అందమైన ముగ్గులు వేసి వాటికి రంగులు దిద్దారు. సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ ముగ్గులు వేయడం వాటికి రంగులు దిద్దడం మన భారతీయ సంస్కృతిలో ఒక భాగమని ప్రతి సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని విద్యార్థులకు సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం పోటీ నిర్వహిస్తూ మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహనను కలిగిస్తున్నామని తెలిపారు. 6,7 తరగతులలో రంగవల్లులు ఫలితాలలో ప్రథమ స్థానం పి. ప్రవల్లిక ద్వితీయ స్థానం జే. హర్షిణి 8 నుండి 10 వ తరగతులలో ప్రథమ స్థానం ఆర్.అమృత ద్వితీయ స్థానం సి. హెచ్.రేణుకలను ఎంపిక చేశారు. మరికొందరి విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు ప్రకటించారు ఈరంగవల్లుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా జి.విజయలక్ష్మి, పి.వెంకటలక్ష్మి, ఎం.రమ్యకృష్ణ బి.హరిణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ కె.ఎస్.వి.జి. శోభ స్కూల్ హెచ్.ఎం. శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మెరిట్ విద్యార్థులకు 50,000 వితరణ



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గోగినేని పాలెం ఎన్ జి.రంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2018 సం" లో 10 వ తరగతి లో ప్రథమ స్థానం పొందిన గంధ్ర నవ్యకు రూ 20వేలు, 2019 విద్యా సం" లో 10 లో ప్రథమ స్థానం పొందిన వేములమడ సాత్వికకు రూ 30 వేలు మొత్తం రూ 50 వేల నగదు బహుమతులను స్వర్గీయ పిన్నమనేని వెంకయ్య జ్ఞాపకార్థం, వారి కుమారుడు పాఠశాల పూర్వ విద్యార్థి, పాఠశాల భవన పునర్నిర్మాణ దాత డా.పిన్నమనేని లెనిన్ పంపించగా, ఆ మొత్తాన్ని చిన్న కళ్ళేపల్లి వాస్తవ్యులు, ప్రస్తుత పాఠశాల తల్లిదండ్రుల కమిటీ కో-ఆప్షన్ సభ్యులు మాలింపాటి పిచ్చేశ్వరరావు చేతుల మీదుగా, ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావుకు అందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గొప్ప మనసుతో, దాతృత్వంతో దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగపరచుకొని విద్యార్థులందరూ, భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదిగి, కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ కో-ఆప్షన్ సభ్యులు మాలెంపాటి పిచ్చేశ్వరరావు మాట్లాడుతూ, దాతలు డా పిన్నమనేని లెనిన్ పాఠశాల అభివృద్ధి కోసం గతంలో కూడా ఎన్నో రకాలుగా కృషి చేశారని, పాఠశాల భవన నిర్మాణంలో, పేద విద్యార్థులకు, మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు ఇచ్చే విషయంలోనూ, పాఠశాల మౌలిక వసతుల కల్పన విషయంలోనూ డా పిన్నమనేని లెనిన్ కవిత దంపతులు అనేకసార్లు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేయడం జరిగిందన్నారు. వారు అందించిన సహకారాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని విద్యార్థులందరూ ఉన్నత స్థితికి ఎదిగి, మంచిగా స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న పిల్లలతో డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రాం



**గూడూరు మేజర్ న్యూస్:** గూడూరు మండలం మల్లవోలు గాంధీ బొమ్మ సెంటర్లో జరుగుతున్న ధనుర్మాస మహోత్సవాలలో భాగంగా బుధవారం చిన్న పిల్లలతో డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమం అత్యంత ఆహ్లాదకరంగా సాగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు వివిధ పాటలకు డాన్సులు వేసి ఆకట్టుకున్నారు. చిన్నారుల ప్రదర్శన చూసి ప్రేక్షకులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ముద్దునేని వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్ హాజరయ్యారు తుర్లపాటి శేఖర్ తదితర గ్రామ పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



**నందిగామ,, జనవరి 2, మేజర్ న్యూస్:** నూతన సంవత్సర సందర్భంగా ఏటి పక్క గ్రామాల టిడిపి సీనియర్ నేతలు మన్నే కళావతి, చెరుకూరి హేమారావు, తోట నాగమల్లేశ్వరరావు, గాడి పత్తి శ్రీనివాసరావు తదితరులు ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన అనంతరం, గ్రామాల సమస్యలను తెలియజేశారు.

## పెదపారుపూడి మండల పరిషత్ ఏవో మాధవరావు హఠాన్మరణం



**పామర్రు జనవరి 2 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండల పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా పనిచేస్తున్న గుంజా మాధవరావు హఠాన్మరణం చెందారు. తిరుపతి నుండి రైలులో గుడివాడ వస్తుండగా కావలి వద్ద గుండెపోటు రావడంతో ఆయన మరణించారు. ఆయన మృతదేహానికి ఆయన స్వగ్రామమైన గుడివాడ రూరల్ మండలం కాసిపూడి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. గుంజా మాధవరావు మృతి పట్ల ఏపిఎన్జీవో గుడివాడ యూనిట్ నాయకులు రాజేంద్ర, పెదపారుపూడి ఎండిఓ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## అభివృద్ధి సంక్షేమపై ప్రణాళికలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తెలుగురావుపాలెం గ్రామ గ్రామపంచాయతీలో సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు అధ్యక్షతన గ్రామ సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను సూచించారు. గ్రామ సభలో తెలుగులోరావు పాలెం పంచాయతీ మైనర్ పంచాయతీ అగుటవలన నిధులు కొరత వలన పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులను, పబ్లిక్ ఆప్షన్లో చెరువులు పాటలు నిర్వహించాలని గ్రామస్తులు కోరారు. సర్పంచ్ చెరువులు సొసైటీల పరిధిలో ఉండటం వలన పబ్లిక్ ఆప్షన్ సాధ్యసాధ్యలను చూసి పై అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ గ్రామ సభలో పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది మాజీ సర్పంచ్ ఆరుంబాక రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీ బాలశౌరికి శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరిని మచిలీపట్నంలోని వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వరుడి కల్యాణోత్సవం

### భక్తులతో కిటకిటలాడిన ఆలయం.. భక్తులకు అన్న సంతర్పణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పులిగడ్డలో కొలువై ఉన్న అలివేలు మంగా, రాజ్యలక్ష్మి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం దేవాదాయశాఖ ఆధర్యంలో వెంకటేశ్వరుడి కల్యాణోత్సవం నయనానందకరంగా జరిగింది. వైఖానస ఆగమ పండితులు దీవి కృష్ణమాచార్యుల బ్రహ్మత్వంలో విఖనసాచార్యులు, ధన్వంతరాచార్యులు, పార్థాచార్యులు వేదమంత్రాలతో కల్యాణం జరిపించారు. తొలుత వెంకటేశ్వరస్వామికి పంచామృత గోక్షీరఅభిషేకాలు చేసి విశేషంగా అలంకరించారు. స్థానిక వికాస తరంగిణీ భక్తబృందం సభ్యులు విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణ చేశారు. గోవింద నామాలను పఠించారు. భక్తుల సహకారంతో కళ్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఏర్పాట్లను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండలి భవన్నారాయణ, ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు లు పర్యవేక్షించారు.

# పెడన కలంకారీకి పూర్వవైభవం తీసుకువద్దాం



**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కలంకారీ క్లస్టర్ ఏర్పాటుతో పదివేల కుటుంబాలకు లబ్ధి**

పెడన, మేజర్ న్యూస్ : కలంకారి క్లస్టర్ ఏర్పాటుతో పెడనకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు రావటంతో పాటు, ఆ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్న ట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ఈ మేరకు మచిలీపట్నం రెవిన్యూ డివిజన్ పరిధి లోని పెడనలో కలంకారీ క్లస్టర్ ఏర్పాటుకు గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవిన్యూ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి అనువైన స్థలాన్ని పరిశీలించారు. పట్టణంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆనుకునివున్న స్థలంతో పాటు, కంపోస్ట్ యార్డ్ సైట్ ను కూడా పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ క్లస్టర్ ఏర్పాటుకు సుమారు 7 ఎకరాల స్థల విస్తీర్ణం అవసరం ఉంటుందన్నారు. క్లస్టర్ ఏర్పాటుతో కలంకారీ రంగంలో మెరుగైన ఉత్పాద కత సామర్థ్యం, నాణ్యత, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. ప్రాచీన కాలం నుండి వస్తున్న సాంప్రదాయ పద్ధతులను పరిరక్షించుకో వడంతో ఈ రంగంలో కళాకారులకు మెరుగైన శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కలంకారి క్లస్టర్ దోహదపడుతుందని కలెక్టర్ డీ.కే. బాలాజీ అన్నారు. ఈ స్థల పరిశీలనలో కలెక్టర్ తో పాటు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్. వెంకట్రావు, మచిలీపట్నం ఆర్డీఓ కే.స్వాతి, మున్సిపల్ కమిషనర్ ఎం. గోపాలరావు, తహసిల్దార్ కే. అనిల్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ కాజా ఉన్నారు.

# 2025వ సంవత్సరం బీసీల నామ సంవత్సరం



నందిగామ, జనవరి 2, మేజర్ న్యూస్ : 2025 బిసి నామ సంవత్సరం అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపిల ప్రభుత్వం బీసీలకు ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వ పదవుల్లో బి. సి లకు పెద్ద పీట వేసినదని ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దని వీరాస్వామిన్ పేర్కొన్నారు. గత ప్రభుత్వమాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన సొంత సామాజిక వర్గాన్ని కి ఉన్నత ప్రభుత్వంలో కీలకమైన పెద్ద ఉద్యోగాలు, ఉన్నత పదవులు ఇచ్చి ఒక నీచమైన సంస్కృతిని ఆనాడు జగన్మోహన్ రెడ్డి పాటించారని వీరన్న మాజీ ముఖ్య మంత్రి పై విమర్శలు కురిపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ని ప్రభుత్వ ప్రధనకార్యదర్శి గా నియమించిన ఘనత అంతే కాకుండ రాష్ట్ర డిజిపిగా బీసీ సమాజిక వర్గం, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా బీసీ సమాజ్ వర్గానికి చెందిన వ్యక్తులను నిర్మించారనీ వీరాస్వామిన్ పేర్కొన్నారు. ప్రభుత్వంలో అతి ముఖ్యమైన కీలకమైన పోర్టు పోలియో మంత్రి పదవులలో బీసీలకు పెద్దపీట వేశారని శాసనసభ స్పీకర్ గా అయ్యన్నపాత్రులు లాంటి సీనియర్ మోస్ట్ బీసీ నాయకులు నియమించి బీసీలకు అత్యున్నతమైన గౌరవం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందని వీరాస్వామిన్ హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కూడా బీసీలకు తెలుగుదేశం పార్టీలో ఉన్నత స్థానం లభిస్తుందని రాష్ట్రం వ్యాప్తంగా బీసీల్లో పండగ వాతావరణం నెలకొంటుందని వీరాస్వామిన్ సంతోషం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అంటే బీసీలు, బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరూపించరని అందుకే 2025 సంవత్సరాన్ని బీసీల నామ సంవత్సరంగా ప్రకటించారనీ వీరాస్వామిన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్.ఓ.సిలు అందజేత



**నియోజకవర్గానికి తాజాగా రూ.34.92 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు, రూ.9.30 లక్షల ఎల్.ఓ.సిలు మంజూరు.**

**లబ్ధిదారులకు చెక్కులను, ఎల్.ఓ.సీలను, సీఎం సందేశ పత్రాన్ని అందజేసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు**

జి.కొండూరు మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో 56 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.34.92 లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. మరో 5 గురికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) కింద రూ.9.30 లక్షలు మంజూరయ్యాయి. మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయం,, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఈ సాయాన్ని చెక్కులు, ఎల్.ఓ.సిల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. వీటితోపాటు సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి కోలుకున్న విధానం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అందరూ బాగానే ఉన్నారని, ప్రస్తుతం అందిస్తున్న సాయంతో తమకు మరింత భరోసా కల్పించినట్లు అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు కి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అనతికాలంలోనే సాయం మంజూరు అవుతుందన్నారు. అనారోగ్యానికి గురి ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. రెడ్డిగూడెం మండలంలో 10 మందికి రూ.4.63 లక్షలు, మైలవరం మండలంలో 13 మందికి రూ.10.47లక్షలు, జి.కొండూరు మండలంలో 17 మందికి రూ.7.84 లక్షలు, కొండపల్లి మున్సిపాలిటీలో 5 గురికి రూ.2.80 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలో 6 గురికి రూ.6.88 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలో 5 గురికి రూ.2.28 లక్షలు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరయ్యాయి. నియోజకవర్గంలో ఎల్.ఓ.సి నుంచి 5 గురికి రూ.9.30.లక్షలు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమాల్లో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## డీపీఆర్టీయూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఏ.కొండూరు, మేజర్ న్యూస్: మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద గురువారం డీపీఆర్టీయూ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2025వ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఆర్టీయూ రాష్ట్ర నాయకులు రాజకుమార్ మండల డెమోక్రటిక్ పిఆర్టియు నాయకులు మండల విద్యాశాఖ అధికారి కేశవరావును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఈఓ చేతుల మీదగా యూనియన్ క్యాలెండర్ గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరంగపురంలో రెవెన్యూ సదస్సు నిర్వహణ



పామర్రు జనవరి 2 మేజర్ న్యూస్ : పమిడిముక్కల మండలంలోని శ్రీ రంగపురం గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు తహసిల్దార్ కె.నవీన్ కుమార్, నోడల్ అధికారి ఎం.ఫణి ధూర్జటి, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కె.ఏసు పాదం, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్లు హాజరయ్యారు. ఈ గ్రామసభలో వివిధ సమస్యలకు సంబంధించి రైతుల నుండి ఐదు అర్జీలు వచ్చాయని తహసిల్దార్ నవీన్ కుమార్ తెలిపారు.

## జిల్లా రెడ్ క్రాస్ మేనేజ్ మెంట్ కమిటీ సభ్యునిగా పారేపల్లి సాయిబాబు నియామకం



నందిగామ, జనవరి 2, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో రెడ్ క్రాస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025 టు 2027 మూడు సంవత్సరముల కాలపరిమితి కి జిల్లా అధ్యక్షులుగా జాస్తి సత్య నారాయణ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుమొత్తం పది మంది జిల్లా సభ్యులుగా ఎన్నికయ్యారు. నందిగామ నుండి సమాజ సేవకులు పారేపల్లి సాయిబాబును మేనేజ్ మెంట్ కమిటీలో సభ్యులుగా నియమితులయ్యారు.

## డిజిటల్ స్టూడియోను ప్రారంభించిన విప్ సౌమ్య



నందిగామ, జనవరి 2, మేజర్ న్యూస్ : పట్టణంలోని సీఎం రోడ్‌లో గురువారం కూటమి నేతలతో కలిసి నూతనముగా ఏర్పాటు చేసిన ఓం సాయి డిజిటల్ స్టూడియోను ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ మేరకు ఓం సాయి డిజిటల్ స్టూడియో యాజమాన్యానికి వారి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, గుత్తికొండ రాంబాబు, వివిధ హోదాలో ఉన్న పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు స్వాగతం పలికిన మున్సిపల్ వైస్ చైర్మన్



పెడన,మేజర్ న్యూస్ : కలంకారి క్లస్టర్ స్థల పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్కు స్వాగతం పలికి ఆయనను సత్కరించామని మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ కాజా తెలిపారు. ఈ మేరకు స్థలపరిశీలనకు వచ్చిన కలెక్టర్కు దృశ్యాలువా కప్పి సత్కరించారు. అనంతరం అక్కడ ఉన్న పరిస్థితులను కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, మున్సిపల్, సచివాలయ అధికారులు ఉన్నారు.

### సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి

# పదవి వీరమణ పొందడం అభినందనీయం



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషన రేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి ది.31.12.2024 తేదిన పదవీ విరమణ చేసిన ఆరుగురు పోలీస్ అధికారు లను పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు వారి కార్యాలయంలో డి.సి. పి.కృష్ణమూర్తి నాయుడు, పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజ లకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినం దించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. సి.ఎస్.డబ్ల్యూ. రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ వి.సత్యనారాయణ, వి.ఆర్. అసిస్టెం ట్ సబ్ఇన్స్పెక్టర్ అబ్దుల్ రషీద్, వన్ ట్రాఫిక్ పి.ఎస్. అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ ఎ.శరాబంది రావు, సి.ఎ.ఆర్. అసిస్టెంట్ రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ పి.వి.రమణ, సి.పి.ఓ క్లాస్ -4 జి.వి.రాఘవరావు, సి.ఎ.ఆర్. క్లాస్ -4 బి.ఊర్మిళ పదవీవిరమణ పొందారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, ఏ.ఓ సునీత, ఏ.సి.పి. ప్రసాద రావు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు, అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నాకూ నా కుటుంబానికి రక్షణ కల్పించండి

### బాధితుడు మానేపల్లి వెంకటలక్ష్మి రాజా



**విజయవాడ, మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా పక్కన ఇంట్లో ఉంటున్న అసఫ్ ఈశ్వర్.(న్యాయ వాది), అసఫ్ సుధాకర్, అసఫ్ బాబ్జి,వెంకటరావు అనే వ్యక్తులు తాము నివసిస్తున్న ఇంటిని కబ్జా చేయాలని చూస్తున్నా రని బాధితుడు మానేపల్లి వెంకటలక్ష్మి రాజా ఆరోపిం చారు. ఈ మేరకు ఆయన గురువారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానేపల్లి వెంకట లక్ష్మి రాజా అనే తను విజయవాడలోని సూర్యరావుపేటలో నివాసం ఉంటున్నానని తెలిపారు. కొద్ది రోజులు క్రితం అసఫ్ ఈశ్వర్ అనే న్యాయవాది మా కుటుంబం యొక్క స్థితిగతులు తెలుసుకొని తమ ఇంటిని మేము కొంటామని కోటి రూపాయలు ఉన్నాయని చెప్పారు. అమ్మే ఆలోచన లేదని ఈ ఇంటిని బాగు చేయించి ఇక్కడే స్థిర పడదాం అని చెప్పడం జరిగిందని చెప్పారు అనుకున్న విధంగానే ఇంటిని బాగు చేయించి కుటుంబంతో సూర్యారావుపేట లో ఉన్న తన ఇంటిలో దిగామని అప్పుడు నుండి తమ ఇంటి పై దాడులు తీవ్రతరం అయినాయని ఆవేదన వ్యక్తం చేశా రు. ప్రతిరోజు ఇంటిపై బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌ని పంపించి రాళ్లు, మద్యం బాటిల్స్ విసిరే వారని, తన తల్లికి తలకు గాయం చేశారని ఆరోపిం చారు. కనీసం అంబులెన్స్ కూడా దారి ఇవ్వలేదని మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. మూడు కోట్లు విలువ చేసే ఇంటిని తక్కువ ధరకి అమ్మాలని తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చేవారని, ఇంటికి అద్దెకు దిగిన వారిని కూడా భయభ్రాంతులకు గురి చేయడంతో అద్దెకిచ్చిన వారు కూడా ఖాళీ చేసి వెళ్లిపోయారని ఎవరు కూడా భయపడి అద్దెకి దిగడం లేదన్నారు.తమ కుటుంబంలో దాడులు పెరిగిపోయాయని తనకు తన కుటుంబానికి ప్రాణహాని ఉందని సెప్టెంబర్ లో సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తామని వెళితే అక్కడ పోలీసులు తన పై అసభ్యంగా మాట్లాడి పంపించేశారు అని ఆరోపించారు.మమ్ముల్ని విజయవాడ పోలీస్ కమిషనర్ ఆఫీస్ కి కూడా వెళ్ళనివ్వడం లేదని వాళ్ళ అనుచరులతో మమ్మల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. తనకు తన కుటుంబానికి అన్యాయం జరిగిందని దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వపరంగా తనకు తన కుటుంబానీ కి న్యాయం చేయాలని మీడియా ముఖంగా అభ్యర్థించారు.

# ఘనంగా మాజీ ఏఎంసీ ఛైర్మన్ కొత్త సాంబశివరావు సంస్కరణ



### మండలంలో ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది

### కుటుంబ సభ్యునిలా ఆయనతో అనుబంధం మరువలేనిది

### కొత్త వెంకట సాంబశివరావు సంస్మరణ సభలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**చందర్లపాడు, జనవరి 2, మేజర్ న్యూస్:** మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా, నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా కొత్త వెంకట సాంబశివరావు తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు వెలకట్టలేనివని ఏపీ ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. గురువారం చందర్లపాడు మండలం వెలదికొత్తపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మాజీ మంత్రివర్యులు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులునెట్టెం రఘురాం,నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబాలపల్లి రమాదేవి స్థానిక నేతలతో కలసి పాల్గొన్నారు. తొలుత సాంబులు విగ్రహావిష్కరణ చేసి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, సాంబశివరావు తెలుగుదేశం పార్టీలో తనకంటూ ప్రత్యేకత చాటుకున్నారన్నారు. దేవినేని రమణ, ప్రభాకరరావు తో పనిచేసిన మండలంలో ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కార దిశగా ఆయన చూపిన చొరవ మరువలేనిదన్నారు. సాంబశివరావు ని చూస్తే కుటుంబ సభ్యునిలా ఉండేదని, గతంలో కొత్తగా ఎమ్మెల్యే ఐన సందర్భంగా ఏ సబ్జెక్టుపై ఏవిధమైన అవగాహన ఉండాలో ఏలా మాట్లాడాలో ప్రజల సమస్యలపై ఏవిధమైన దృష్టి పెట్టాలో చెప్పేవారని అదేవిధంగా వెలదికొత్తపాలెంలో ప్రజల సమస్యలను పదే పదే తనదృష్టికి తీసుకొచ్చి పరిష్కారదిశగా అడుగులు వేయించారన్నారు. ఇళ్లస్థలాల సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించి లబ్ధిదారులకు మేలు చేసారన్నారు.దేవినేని రమణ తో పనిచేసి ఎత్తిపోతలపథకాలను ఈ ప్రాంతానికి తీసుకొచ్చి వాటి ఫలాలను రైతులకు అందించేందుకు చేసిన పని ఎన్నటికీ మరువలేదన్నారు. కొద్ది రోజుల క్రిందట దేవినేని ఉమా సాంబులు ని పరామర్శించినప్పుడు ఆరోగ్యం కుదటపడి మళ్లీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని ఆశించినా ఫలితం లేకపోయిందని నిజంగా ఆయన లేని లోటు తీర్చలేదని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తండాల్లో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు



**విసన్నపేట మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని చంద్రుపట్ల, తెల్ల దేవరపల్లి తండాల్లో గురువారం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఇద్దరి నుండి 8 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీకి సిద్ధం గా ఉన్న 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అనంతరం ఇద్దరు వ్యక్తులను తిరువూరు ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. ఈ దాడుల్లో ఎస్సై జె.ఎలియాజర్, హెచ్ సి బి.సుబ్బారావు. సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గన్నె



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలోని మైలవరం శాసనసభ్యుని వారి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కూటమి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని ఆప్యాయంగా పలుకరిం చారు. తిరిగి వారికి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు నూతన ఏడాది శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా), బుధవారం ప్రత్యేకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా పలువురు క్యాలెండర్లను, డైరీలను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు చేత ఆవిష్కరింపజేశారు. ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మన గ్రోమోర్ సెంటర్‌లో ఆకస్మిక తనిఖీలు



**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పుత్రేల గ్రామంలో వున్న మన గ్రోమోర్ సెంటర్ ను గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారిణి జి.రాజ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులు, పురుగుమందుల లైసెన్సులను, ఓ-ఫారాలు, బిల్లు. ఇన్వాయిస్. స్టాక్ ను పరిశీలించారు. ఎరువుల ఇ-పోస్ స్టాక్స్. గోడౌన్ల స్టాక్ ట్యాలీ చేసారు. పలు ఎరువుల నమూనాలను పరీక్ష నిమిత్తము ఎరువుల పరీక్ష కేంద్రానికి పంపించామని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు భీక్షాలు, రైతులు పాల్గొన్నారు.

## జనసేనలోకి వైసీపీ కార్యకర్తలు



**కోడూరు, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ ఎమ్మెల్యే సమక్షంలో ఊటగుండం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు జనసేన పార్టీలో చేరారు,. పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కూరాకు సురేష్ సహా మరో 80 మంది అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, వెంకట్రామ్ ల చేతుల మీదగా జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ఐదేళ్ల పాలనలో తీర ప్రాంతంలో ఐదు వేల ఎకరాలు భూములు బీడుగా మార్చారని అందువల్లే తమ పార్టీకి ఆదరణ పెరిగిందన్నారు. తమ హయాంలో ఔట్ ఫాల్ స్లూయిజ్‌లను నిర్మించి ఐదు వేల ఎకరాలు సాగులోకి తీసుకురాకవటమే తన ధ్యేయమన్నారు.



## వీరాస్వామిన్ కుటుంబ సభ్యులకు పరామర్శ

**నందిగామ, జనవరి 2, మేజర్ న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు వీరంకి వీరాస్వామిన్ కుటుంబ సభ్యులను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి శ్రీదేవినేని ఉమామహేశ్వర రావు పరామర్శించారు. ఇటీవల కాలంలో వీరాస్వామిన్ తండ్రి సీనియర్ నాయకులు ముత్యాలు పరమపదించగా గురువారం నాడు కంచల గ్రామంలో వారి స్వగృహంలో ముత్యాల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సెమెన్ బ్యాంక్‌ను సందర్శించిన పశు సంవర్థక శాఖ డైరెక్టర్



**గన్నవరం, జనవరి 2, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పశు సంవర్థక శాఖ సంచాలకులు డాక్టర్ టి. దామోదర నాయుడు గురువారం గన్నవరం సెమెన్ బ్యాంక్ ఆవరణలో జిల్లా పశుసంవర్థక శాఖ ఉపసంచాలకుల వారి కార్యాలయం భవనం ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ దామోదర్ నాయుడు మాట్లాడుతూ తొందర్లో ఇక్కడ పశు సంవార్థక శాఖ ఉప సంచాలకులు, పశు సంవార్థక శాఖ కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సెమెన్ బ్యాంకు ఉపసంచాలకులు డాక్టర్ కే శ్రీనివాసులు, డాక్టర్ వి.గోపీచంద్ అల్లాపురం సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.వి బాలకృష్ణారావు గన్నవరం ఉంగుటూరు మండలాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి లంక లితీష్ ఆర్థిక సహాయం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం పట్టణంలో తెలుగుదేశం కార్యకర్త అయిన కుంకాల రామారావు గురువారం అకాల మరణం చెందారు. సమాచారం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ నాయకులు రామారావు కుటుంబాన్ని పరామర్శించి, తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అన్నివేళలా సహాయ, సహకారంగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ తన సొంత నిధుల నుండి రామారావు కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారుఈ కార్యక్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జల్లి కృష్ణ,దూరు బాలకృష్ణ,బూడిపూటి వెంకట్రావు, కరీం దాదా,రమేష్, భోగ్యం రాములు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆర్డీవో బాలకృష్ణ



**నందిగామ, జనవరి 2, మేజర్ న్యూస్:** నూతన సంవత్సరం సంద ర్భంగా యన్ టీ ఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఐఏఎస్ను నంది గామ రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి 2025 సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.

# కానిస్టేబుల్ సెలక్షన్లో అపశృతి

## దేహదారుఢ్య పరీక్షలో యువకుడి మృతి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానిస్టేబుల్ ఉద్యోగం వస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఆ యువకుడి కుటుంబానికి తీవ్ర నిరాశ మిగిలింది. కృష్ణా జిల్లా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల దేహ దారుఢ్య పరీక్షలో అపశృతి చోటుచేసుకుంది. 1600 మీటర్ల పరుగు పందెం లో ధారావత్ చంద్రశేఖర్ అనే యువకుడు ఆకస్మికంగా కుప్ప కూలాడు. చికిత్స అంది స్తుండగా మచిలీపట్నం సర్వజన ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు. మృతి చెందిన అభ్యర్థి కృష్ణాజిల్లా ఏ. కొండూరు గ్రామానికి చెందిన ధారావత్ చంద్ర శేఖర్ (25) మృతి చెందడం పట్ల జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ గత కొన్ని రోజులుగా ఉద్యోగ నియమక ప్రక్రియలో భాగంగా ప్రిలిమినరీ పరీక్ష లో ఉత్తీర్ణత పొందిన వారికి దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహిస్తోంది. ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన అభ్యర్థులకు లక్ష్మీ టాకీస్ సెంటర్లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నారు. గురువారం ఫిజికల్ ఈవెంట్ కి వచ్చిన అభ్యర్థి దారవత్ చంద్రశేఖర్ ఈ ఈవెంట్స్ చేస్తూ ఉండగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో పడిపోవడం జరిగింది. హుటా హుటిన అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తుండగా పాపం ఆ యువకిషోరం అర్ధంతరంగా అనంతలోకాలకు వెళ్లిపోయాడు. ఉద్యోగం సాధించి కుటుంబ సభ్యులను పోషిస్తాడని ఎంతో ఆశతో ఎదురుచూసిన తల్లిదండ్రులకు ఈ చేదు వార్త కన్నీటిని మిగిల్చింది.

# యువకుడి మృతికి సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పోలీస్ కానిస్టేబుల్స్ దేహదారుఢ్య పోటీల్లో గుండె పోటుతో మరణిం చిన యువకుడు దారావత్ చంద్రశేఖర్ రావు ఆకస్మిక మరణానికి, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం ఎ పి ఎస్ ఎల్ పి ఆర్ బి వారి ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలలో దరావత్ చంద్రశేఖర రావు (తండ్రి దేవ) 25 సంవత్సరాలు అని,ఎ.కొండూరు, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన అభ్యర్థి ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్(పి. ఇ. టి ) లో భాగంగా నిర్వహించిన 1600 మీటర్ల రన్నింగ్ లో ఉదయం 8.15 గంటల సమయంలో రన్నింగ్ చేస్తూ నాలుగో ల్యాప్ (నాల్గవ రౌండ్) పూర్తి చేయడానికి మరికొంత దూరంలో ఉండగా రన్నింగ్ ట్రాక్ పై పడిపోవడం జరిగిందని జిల్లా పోలీస్ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.వెంటనే వైద్య సిబ్బంది అప్రమత్తమై ప్రథమ చికిత్స అందించి 8.35 గంటలకు అంబులెన్స్ లో బం దరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఇది ఇలా ఉండగా సదరు దరావత్ చంద్రశేఖర రావు బందరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం 2.14 గంటలకు కార్డియాటిక్ అరెస్ట్ (హార్ట్ ఎటాక్) తో మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. ప్రాథమికంగా చేసిన రిపోర్టులలో భాగంగా అతనికి సెప్సిస్ కారణంగా డబ్ల్యు బి సి కౌంట్ 30,000 చేరిందని, అదేవిధంగా ఆ యువకుడు గత ఐదు రోజుల నుండి తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. గురువారం తన కాల్ లెటర్ లో ఉన్న తేదీ ఆధారంగా టెస్టులకు హాజరు అవడం జరిగిందన్నారు. కానిస్టేబుల్ అభ్యర్థులందరికి జిల్లా ఎస్. పి. ఆర్ గంగాధర్ రావు ఒక ముఖ్య ప్రకటన చేశారు.

శారీరక దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వారి ఆరోగ్య స్థితి గతులను ఆధారంగా చేసుకుని టెస్టులకు హాజరవ్వాల న్నారు. అలాగే ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండాలని తెలిపారు. వారికి ఇచ్చిన తేదీన ఏదైనా అనారోగ్య కారణంగా పాల్గొనలేకపోతే చివరి రోజు అయిన 20వ తారీఖున హాజరయ్యేలా జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అనుమతి పొందవచ్చునని తెలిపారు.

# పేదల పక్షాన పోరాడిన "జాస్తి" అజరామరుడు



**గన్నవరం, జనవరి 2, మేజర్ న్యూస్ :** పేద ప్రజల శ్రేయస్సు కోసం అనునిత్యం తపిస్తూ ఎర్రజెండా చేతబూని, ఎందరికో స్ఫూర్తినిచ్చిన గొప్ప నాయకుడు జాస్తి అని గన్నవరం మాజీ ఎంపీపీ పొట్లూరి బసవరావు అన్నారు. గురు వారం కేసరపల్లి గ్రామంలో అమరుల స్తూపం వద్ద అమరవీరుడు జాస్తి బసవరావు వర్ధంతి కార్యక్రమం సిపిఎం గ్రామ శాఖ నాయకులు సూదాబత్తుల బుజ్జి ఆధ్వర్యంలో జరిగింది. బసవరావు స్థూపానికి పూలమాలలు వేయడంతో పాటు జెండాను పెద్దలు ఆవిష్కరించారు. పొట్లూరి మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో ఆంధ్ర ప్రాంతంలో నేలకొరిగిన జాస్తి విద్యార్థి దశలోనే ఎర్ర జెండా చేత బూని పేదల పక్షాన పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన మేనల్లుడుగా తాను కూడా పేదల కోసం సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. తన తల్లిదండ్రులు కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణారావు మాట్లాడుతూ.. అగ్రవర్ణ ధనిక రైతు కుటుంబంలో పుట్టినా అనునిత్యం పేదల పక్షాన నిలిచారని, రైతులు, కౌలుదారుల సమస్యల పరిష్కారానికి సాగే ఉద్యమాల్లో ముందు భాగాన నిలిచేవారని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పేదల సాగు భూములు, ఇళ్ల స్థలాల సమస్యలు, విమానాశ్రయ విస్తరణ బాధితుల తరుపున నిలిచి పోరాడారన్నారు. గన్నవరం ప్రాంతంలోని కేసరపల్లి గ్రామ పంచాయతీలో అత్యధిక మంది పేదలకు ఇళ్ల స్థలాలు సాధించటంలో ఆయన పాత్ర కీలకం అన్నారు. జాస్తి ఆశయాల సాధన కోసం పనిచేయడమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, బడుగు మరియ దాసు, బుద్దవరం సర్పంచ్ బడుగు బాలమ్మ పాల్గొన్నారు.



## హైందవ శంఖారావం సభను జయప్రదం చేయాలి

### గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ

**గన్నవరం, జనవరి 2, మేజర్ న్యూస్ :** హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి, దేవాలయాల సంరక్షణ డిమాండ్‌తో జనవరి 5న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హైందవ శంఖారావం సభను జయప్రదం చేయాలని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్ల గడ్డ వెంకట్రావ్ పిలుపునిచ్చారు. కేసరపల్లిలో జరగనున్న హైందవ శంఖారావం సభ ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారధిని అభినందించారు. గత 15 రోజులుగా పార్థసారధి ఇక్కడే ఉండి ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేసారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గా తనవంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు.

# జనసేన పార్టీలోకి భారీగా చేరికలు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ బడుగు బలహీన వర్గాలకు చేరువైందని, జనసేన సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం కోడూరు మండలం ఊటగుండం ప్రాంతానికి చెందిన వైసీపీ కార్యకర్తలు కూరాకు సురేష్ తో పాటు మరో 80 మంది జనసేన పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే మండలి, నియోజకవర్గ యువనాయకులు వెంకట్రామ్ లు జనసేన పార్టీ కండువాతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ తీర ప్రాంతాలకు మొదటి నుండి అన్నిటిలోనూ అండగా ఉంటున్నానని, గడిచిన ఐదేళ్ల పాలనలో ఐదు వేల ఎకరాలు బీడు పడ్డాయని అవుట్ఫాల్ స్లూయిజ్ నిర్మించి ఐదువేల ఎకరాలుసాగులోకి తేవడమే తమ ముందున్న కర్తవ్యం అని అన్నారు. తీర గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కారమే లక్ష్యం అని ప్రతి చేనుకునీరు, ప్రతి ఇంటికి కుళాయి జనసేన పార్టీ యొక్క ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, జిల్లా పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, టి సి చైర్మన్ ఉజ్జనేని శివాజీ పార్టీ నాయకులు పోతబోయిన కరుణ్ కుమార్, సిద్దినేని అశోక్ నాయుడు బాధల లోలాక్షుడు నాయుడు కొల్లి వెంకటేశ్వరరావు దేవన బోయిన కేశవ నారాయణ పూత బోయిన సీతారత్న సాయిబాబా కాగిత రామారావు పూత పోయిన లక్ష్మణరావు కూరాకు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా



(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రజకులకు అందించి వారికి సమాజంలో ఒక గుర్తింపును తీసుకొస్తానన్నారు. అంతేకాకుండా రజకుల సంక్షేమానికి, ఉపాధికి సంబంధించి ఉన్న జీవోలను ప్రభుత్వం అమలు చేసి వారిని వృత్తి పరంగా మరింత ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్స్ లో బట్టలు ఉతికే పనిని రజకులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దీని కోసం ఉన్న జీవోలను పట్టిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం అందించే అన్ని అభివృద్ధి ఫలాలు రజకులకు చేరితే ఆ జాతి అభివృద్ధి బాట లో పయనిస్తుందన్నారు. రజకుల స్థలాల్లో లాండ్రీ షాపులు పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రజకుల కులస్తులకు కూటమి సర్కార్ ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రజక కుల వృత్తులకు చెందిన పనిముట్లు వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిట్ట చివరి రజక బిడ్డ వరకు ప్రభుత్వ సహాయం అందేలా చూస్తాన న్నారు. శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అధివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. బీసీ లతో మమేకమైన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీ లను ఉన్నత స్థాయికి ముఖ్యమంత్రి చేర్చారన్నారు. 2014-19 మధ్య రజకులకు రజక భవనాలతోపాటు అనేక సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి అందించారన్నారు. బీసీలకు రూ. 39,000 కోట్లు బడ్జెట్ లో కేటాయించారన్నారు. 2019 లో వచ్చిన ప్రభుత్వం బీసీ ల అభివృద్ధిని తుంగలో తొక్కిందన్నారు. శాసనసభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి నా శుభాకాంక్షలన్నారు. కార్పొరేషన్ లకు నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వం కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు. నా వంతుగా రజకుల హక్కుల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రజకుల అభివృద్ధి కి ప్రతి ఒక్క డైరెక్టర్ ఖచ్చితంగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పదవికి వన్నె తీసుకురావాలన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం చైర్ పర్సన్ డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్రం లో అన్ని జిల్లాల నుండి రజక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణే ప్రభుత్వ లక్ష్యం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** 'నేరాల నియంత్రణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గత ఐదేళ్లు రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, మళ్లీ శాంతి భద్రతలను గాడిలో పెట్టాలని శిక్షణ పూర్తిచేసుకున్న ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరేందుకు సిద్ధంగా వున్న ఎస్పీలు, డీఎస్పీలు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. వారితో సమావేశంలో ముఖ్యమంత్రి పలు ఆదేశాలు ఇచ్చారు. "గతంలో రౌడీలు రాజకీయ పార్టీల్లోకి వచ్చినా పార్టీలు మద్దతు తెలిపేవి కావు. కానీ నేడు నేరస్తులే రాజకీయ ముసుగు వేసుకున్నారు. మొన్నటివరకు సోషల్ మీడియాలో ప్రత్యర్థులను-వారి కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇప్పుడు నియంత్రిస్తున్నాం. గత ఐదేళ్లలో కొందరు కళింకిత పోలీసు అధికారులు కూడా ఇష్టారీతిన వ్యవహరించి వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చారు. పోలీసులను శాంతి భద్రతల కోసం కాకుండా రాజకీయ నేతలపై కక్ష తీర్చుకోవడానికి గత ప్రభుత్వం ఉపయోగించుకుంది. గంజాయి, డ్రగ్స్ రాష్ట్రాన్ని హబ్‌గా మార్చేసింది. రాష్ట్రం నుంచే అన్ని చోట్లకు పంపిణీ జరిగేది. దీంతో నేరాల సంఖ్య పెరిగిపోయింది. గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేయడంపైనా దృష్టిపెట్టాం. మీరు కూడా ఎక్కడా విధుల్లో రాజీ పడొద్దు. గం జాయి రవాణా, బెల్ట్ షాపులు నిర్వహణ, ఇసుక అక్రమంగా తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోండి." అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయండి**

'సైబర్ నేరగాళ్లు కూడా రానున్న రోజుల్లో మీకు ఒక సవాల్ గా మారతారు. వారికంటే మెరుగ్గా ఆలోచించినప్పుడే నేరాలను అరికట్టగలుగుతారు. నేరస్తుల కు మీరు ఎక్కడా అవకాశం ఇవ్వొద్దు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు, తద్వారా ఉద్యోగాలు వస్తాయి. నా అంచనాలకు అను గుణంగా మీరు పని చేయాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఉండాలి. గతంలో పోలీసులకు టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చాం. బాడీ ఓన్ కెమెరాలు, సీసీ కెమెరాలు, వంటి పరికరాలు తెచ్చాం. తద్వారా నేరస్తులను గుర్తించడంతో నేరాల సంఖ్య తగ్గింది. కానీ గత ఐదేళ్లు వాటిని నిర్వీర్యం చేశారు. మహిళలు, చిన్నారులపై కొందరు మానవత్వం మరిచి అఘాయిత్యాలకు పాల్పడు తున్నారు. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలి. అసాంఘిక కార్యకలపాలను కట్టడి చేయాలి' అని సీఎం చంద్రబాబు చెప్పారు.



## గ్రామ సభలతో గ్రామ సమస్యలు పరిష్కారం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గ్రామ సభల ద్వారా గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని పులిగడ్డ సర్పంచ్ విజయభాస్కర్ అన్నారు. గురువారం పులిగడ్డ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేశారు పల్లె పండుగ కార్యక్రమంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా సిసి రహదారుల నిర్మాణం చేసిందని గ్రామ అభివృద్ధికి పంచాయతీ ప్రజలు కూడా సహకరించాలని అన్నారు గ్రామస్తులకు మంచినీటి పథకాల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నట్లు గ్రామంలో పలు వార్డుల్లో మురుగునీటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ పూడిక తీత పనులు చేపడుతున్నామన్నారు. అవనిగడ్డ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గొర్రు ముచ్చు ఉమా అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు గ్రామస్తులు పంచాయతీ వార్డు సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీకాకుళం ప్లస్



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జరిగిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జడ్పీహెచ్ఎస్ శ్రీకాకుళం ప్లస్ పాఠశాలకు చెందిన టీ హన్సిక ఫణి దేవి (9వ తరగతి) ప్రదర్శించిన ఫింగర్ప్రింట్ బేస్డ్ కార్ డిటెక్టర్ అనే ఎగ్జిబిటుకు వ్యక్తిగత విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగినది. టి హన్సిక దేవిని గైడ్టీచర్ వి బాలసునితా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమ్మి రెడ్డి అనుపల్లవి భువనేశ్వరి అభినందించారు. ప్రధానోపాధ్యారాలను, గైడ్ టీచర్ను వి.బాల సునీత, విద్యార్థినిని వీరికి సహకరించిన పాఠశాల సిబ్బందిని మండల విద్యాశాఖ అధికారులు బి1 శివ శంకర్ రావు, మహమ్మద్ మోమిన్, ఎస్ఎంసి చైర్మన్ కోడి కోటేశ్వరమ్మ, వైస్ చైర్మన్ పులగం రాజేంద్ర, గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు వీరిని అభినందించడం జరిగినది.

## దేవాలయాల రక్షణ కోసమే హైందవ శంఖారావం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం, హైందవ సంప్రదాయాలకు విలువలు ఇచ్చేందుకే హైందవ శంఖారావం నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి లింగం బసవ శంకర్రావు తెలిపారు. ఈ నెల 5 వతేదీన విశ్వహిందూపరిషత్తు ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే హైందవ శంఖరావం కు దివిసీమ నుంచి హిందువులు లక్షలాదిగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. దివిసీమ ముఖద్వారమైన పులిగడ్డలోని కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం కరపత్రాలు ప్రచార ఫ్లెక్సీలు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలను ప్రభుత్వం నుంచి విముక్తిచేయాలన్నారు. స్వయంప్రతిపత్తి కల్గిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థను ఏర్పాటు చేసి దేవాలయాల నిర్వహణ అప్పగించాలన్నారు. అందుకు చట్టం చేయాలన్నారు. అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్తు ప్రతినిధులు గరికపాటి వీరాంజనేయలు, అరజా ఏడుకొండలు,గుమ్మ డి నరసింహారావు చలం, మండలి భవన్నారాయణ,వెంకటేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

# విలువలతో కూడిన వార్తలతో సమాజానికి నేటి దిన పత్రిక సూర్య దిశా నిర్దేశం

## ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్




**జి.కొండూరుమేజర్ న్యూస్ :** నేటి దిన పత్రిక సూర్య – 2025 క్యాలెండర్‌ను ఐతవరంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ వసంత కృష్ణ ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, నేటి దినపత్రిక సూర్య విలువలతో కూడిన వార్తలతో సమా జానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు. సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని సౌమ్య అన్నారు. ఎవరికి భయపడ కుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజానిజాలను నిగ్గు తేర్చాల్సిన అవసరం పాత్రికేయు లపై ఉందన్నారు.ప్రభుత్వం–ప్రజలకు మధ్య వారధి పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువేయడంలో వాటి పాత్ర కీలక మని పేర్కొన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలందరికీ ఈ క్యాలెండరును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య జిల్లా మేనేజర్, స్టాఫ్ రిపోర్టర్ ఎం.ఏ.ఖాజా మొహిద్దిన్, సీనియర్ పాత్రి కే యులు నరసయ్యలతో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ కార్యాలయంలో కొత్త సంవత్సర వేడుకలు






## మినిస్టీరియల్, ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో గురువారం ఉదయం కొత్త సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ వేడు కలలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొని కేక్ కటింగ్ చేశారు.. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరములో నగరపాలక సంస్థ ఉద్యోగ స్తులు, కార్మికులందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కొత్త సంవత్సరములో ఉద్యోగులకు ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం అవ్వాలని ఆకాంక్షించారు. తన పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలి పారు. కార్యక్రమంలో అధ్యక్షులు దారా రాంబాబు, కార్యదర్శి ఎస్వీఎస్ చలం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, యూనియన్ ఉపాధ్యక్షులు టీవీఎస్ ఎన్ మురళీకృష్ణ, వరప్రసాద్, సహాయ కార్యదర్శి టి ప్రతాప్ కుమార్, జగదీష్ బాబు, కోశాధికారి చదల నాగరాజు, ముఖ్య సలహా దారులు వి ఎన్ వి రమణారెడ్డి, కార్యవర్గ సభ్యులు జి వెంకటేశ్వరరావు, కిరణ్, రాజేంద్ర చేతన్, అశోక్ కుమార్, ఎస్ శ్రీనివాసరావు, సోమి శ్రీను, గోపాలకృష్ణ, కిషోర్ కుమార్, కే రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్వహణ కచ్చితంగా జరగాలి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో ఉన్న మరుగుదొడ్లన్నిటి లోనూ ఎటువంటి మరమ్మతులు లేకుండా చూడాలని విజయవాడ నగరపా లక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా పటమట, బందర్ రోడ్డు, వారధి, నేషనల్ హైవే, లబ్బీపేట వాటర్ ట్యాంక్, ఆర్టీసీ లేబర్ కాలనీ, నైజాం గేట్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్బీపేట లోని వాటర్ ట్యాంక్, గవర్నర్పేట వద్ద గల మరుగుదొడ్లను కమిషనర్ పరిశీలించి నగరపా లక సంస్థ సంబంధిత మరుగుదొడ్లు అన్నిటిలోనూ ఎటువంటి మరమ్మత్తులు ఉండకుండా చూసుకోవాలని, పరిశుభ్రంగా ఉంచుతూ నిత్యం పర్యవేక్షిస్తుం డాలని అన్నారు. నగరం పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, అధికారులందరూ పర్యవేక్షిస్తూ చెత్త సేకరణ నిత్యం జరిగే టట్టు చూసుకోవాలన్నారు. 44వ డివిజన్లో, ఆర్టీసీ లేబర్ కాలనీలో గల ఔట్ఫా ల్ డ్రైన్‌ను పరిశీలించారు, త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 55వ డివిజన్లో గల నైజాం గేటు వద్ద గల ఔట్ ఫర్ డ్రైన్‌ను పరిశీలించి రైల్వే వారి సమన్వయంతో ఔట్పాల్ట్ డ్రైన్ నిర్మించా లన్నారు. విశాలాంధ్ర రోడ్డు వద్ద గల సెంట్రల్ డివైడర్ను పరిశీలించి నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రదేశంలో డివైడర్ ఎత్తును పెంచి, డివైడర్ లో పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాతావరణంలోని కాలుష్య శాతాన్ని తగ్గించే విధంగా, అవకాశం ఉన్న ప్రతి చోట పచ్చదనాన్ని పెంచాలని ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.




## టీడీపీ కార్యకర్తకు రూ.2లక్షల ఆర్థిక చేయూత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు మృతి చెందిన టీడీపీ కుటుం బ సభ్యునికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సాయం మం జూరైంది. దీనికి సంబంధిం చిన చెక్కును స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపూడిలోని మైల వరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు కార్యాలయంలో (టీడీపీ కార్యాలయం) బాధిత కుటుంబసభ్యులకు గురువారం అందజేశారు. వివ రాలు ఇలా ఉన్నాయి. జి.కొండూరు మండలం చినసందిగామ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కోయ సీతారామయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆయన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసు కోవడంతో సీతారామయ్య కుటుం బానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం మం జూరైంది. ఈ సాయాన్ని చెక్కు రూ పంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ సర్పంచి ధనేకుల శ్రీకాంత్, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు మన్నం వెంకటరామయ్య చౌదరి, బూత్ కన్వీ నర్ కోయ పాపారావు సీతారామయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. టీడీపీ కార్యకర్తలు సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ తొలి ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఇదిలావుండగా ఇదే గ్రామానికి చెందిన మద్దాల రఘువరన్‌కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.40వేల చెక్కును కూడా అందజేశారు. ప్రజా సమస్యలపై చొరవచూపుతూ వారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్రాహ్మణ పురోహిత అర్చక క్రికెట్ టోర్నమెంట్



**నందిగామ, జనవరి 2, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర నగర్ అయ్యప్ప స్వామి దేవాలయమునకు సమీపంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ పురోహిత అర్చక క్రికెట్ టోర్నమెంట్‌ను కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి క్రికెట్ టోర్నమెంట్ కు విచ్చేసిన పురోహిత అర్చకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న నరేష్



**పామర్రు జనవరి 2 మేజర్ న్యూస్ :** పామర్రులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం జరిగిన అయ్యప్పల ఇరుముడి కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్పల నుండి ఆశీర్వాదం అందుకున్నారు. వారి దీక్షా యాత్ర విజయవంతం కావాలని ఈ సందర్భంగా నరేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరేష్‌తో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎస్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999